# ఇబ్బందులు లేకుండా వ్యాపారాలు చేసుకోవాలి

## -ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడ నుంచి తాజా టిఫిన్స్ వరకు రోడ్డు కిరువైపులా వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారస్తులు ఎర్పాటు చేసుకున్న సమావేశం బండ్లగూడ రామాలయం ఆవరణలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మా ట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయ ప్రకారం రోడ్డు వెడల్పు కార్యక్రమం ఉంటుంది అని తెలిపారు. ముందుగా మీరు మీకు ఉన్న స్థలంతో పాటుగా అదనంగా మరో 10-15 ఫీట్ల మేర రోడ్డు ఆక్రమించి రేకుల షెడ్డులు వేడుకోవడం వల్ల ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతుంది మిగతా 2లో

## జాతి మనుగడ, అభివృద్ధి, భవిష్యత్తు కోసం

# మాదిగలు బీజేపీకి అండగా ఉండాలి



### మంద క్రిష్ణమాదిగ

సీతాఫలమండి, మేజర్ న్యూస్: మాదిగలు తమ భవిష్యత్తు, అభివృద్ధి, మనుగడ కోసం రానున్న ఎన్నికల్లో బీజేపీకి అం డగా ఉండాలని ఎమ్మా ర్పీఎస్ అధినేత మం దక్రిష్ణమాదిగ అన్నారు. సికింద్రాబాద్ సీతాఫల మండి బీదల బస్తీలో ఆదివారం రాత్రి జరిగిన సికింద్రాబాద్ మిగతా 2లో

# చిన్నదామర చెరువులో 11 ఆక్రమణ, అక్రమ నిర్మాణాలు

- కబ్జా కోరల్లో చిక్కుకొని కనుమరుగవుతున్న చిన్నదామరకుంట
- అక్రమ నిర్మాణాలపై బిఆర్ఎస్ నాయకులు చర్చకు సిద్ధమా..? బిజెపి




నిజాంపేట్ మేజర్ న్యూస్ : చిన్నదామర చెరువులో 11 ఆక్రమణ, అక్రమ నిర్మాణాలు జరిగాయని, ఆ అక్రమ నిర్మాణాలపై బిఆర్ఎస్ నాయ కులు చర్చకు సిద్ధమా అనీ బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్ ప్రశ్నించారు. ఆదివారం నిజాంపేట్ కార్పొరేషన్ బిజెపి ప్రగతి నగర్ ఆఫీస్ లో బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్ పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం, కుత్బుల్లాపూర్ ప్రజాప్రతినిధులు ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు కబ్జాలకు ప్రోత్సహించడమే కాకుండా ప్రత్యక్షంగా, మిగతా 2లో

## సిఎం గారు ఆవుట్ సోర్సింగ్ కు ఉద్యోగులకు

# న్యాయం జరిగేనా?

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆవుట్ సోర్సింగ్‌కింద విధులు నిర్వహిస్తున్న టెక్నికల్-నాన్ టెక్నికల్ వారి బాధలు పట్టించుకోండి
- చాలీ చాలనీ జీతంతో రాజధాని నగరంలో ఏలా బ్రతకాలి-పేషంట్ కేర్ సర్వీస్ ప్రొవైడర్ ఉద్యోగులు
- పాత జి.ఓ. నెం.590ని రద్దుచేసి....కొత్త జి.ఓ. నెం.1038 ప్రకారమే అందరికి సమానంగా జీతాలు చెల్లించండి
- సీనియారిటీగల ఉద్యోగులను ఆవుట్ సోర్సింగ్‌నుంచి కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించండి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వారంతా హైదరాబాద్ జిల్లాలోగల వివిధ ప్రాంతాల్లోగల ప్రభుత్వ ఆసుపత్రుల్లో టెక్నికల్ -నాన్ టెక్నికల్ కింద ఆవుట్ సోర్సింగ్‌కింద సుమారు 10వేలవరకు ఉద్యోగులు 2017నుంచి వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో "పేషంట్ కేర్ సర్వీస్ ప్రొరైడర్"క్రింద ఫార్మసిస్ట్,ల్యాబ్ టెక్నిషియన్,డేటా ఏంట్రీ ఆపరేటర్,ఎక్స్-రే టెక్నిషియన్,ఎం.ఆర్.ఐ. టెక్నిషియన్,స్టాఫ్ నర్సులతోపాటు నాన్ టెక్నిషియన్ అయిన వార్డు బాయ్‌లు తమకు అప్పగించిన విధులను సంబంధిత ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎంతో సక్రమంగా విధులు నిర్వహిస్తున్నప్పటికి వారికి చెల్లించే నెలసరి జీతంమాత్రం ఏమాత్రం చాలడంలేదు. రాజధాని నగరంలో చాలీనంత వేతనాలతో బ్రతుకు జీవనం కొనసాగించాలంటే సాధ్యం కాదు. అయినప్పటికి, ప్రభుత్వంద్వారా అందే జీతాలు సరిగ్గా చాలకపోవడంతో , తల్లిదండ్రులనుంచి అదనంగా మిగతా 2లో

# మహనీయుల సేవలు మరువలేనివి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసమాజ హితం కోరుతు సమాజానికి తమ వంతు సేవలు అందించిన మహనీయుల సేవలను గుర్తు చేసుకుంటు వారి చూపిన మార్గంలో మంచి సమాజ నిర్మాణం కోసం నేటి యువత ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎల్బీనగర్ ఇన్‌ఛార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి సూచించారు. సామాజిక ఉద్యమ కారిణి మిగతా 2లో

# సిఎం గారు ఆవుట్ సోర్సింగ్ కు ఉద్యోగులకు న్యాయం జరిగేనా?

**మొదటి పేజీ తరువాయి :** డబ్బులు తెచ్చుకుని నగరంలో బ్రతుకు జీవనాన్ని కొనసాగిస్తున్నారు. 2017లో డి.ఎం.ఈ. పర్యవేక్షణలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్వ్యూలో ఎంపిక అయిన పేషంట్ కేర్ సర్వీస్ ప్రొవైడర్‌లకు ప్రారంభంలో నెలసరి జీతం కేవలం రూ.12,000లు చెల్లించేవారు. అందులో పి.ఎఫ్.ఈ.ఎస్.ఐ. డబ్బులు పోగా,మిగిలేది కేవలం రూ.10,000ల వరకే చేతికి అందేది. ఆ తర్వాత జి.ఒ.నెం.590కింద వీరి జీతాలను రూ.13,680కి పెంచారు. అందులో రూ.2000లు పోగా వీరికి కేవలం 11,680లవరకు మిగిలేది. చాలీచాలనీ జీతాలతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్న వారికి ఈ జీతాలు ఏమాత్రం చాలకపోవడంతో. 2019లో అప్పటి ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి శాంతికుమారికి పేషంట్ కేర్ సర్వీస్ ప్రొరైడర్ ఉస్మానియా జనరల్ ఆసుపత్రి ఉద్యోగుల తరపున ప్రత్యేకంగా ఆమెనుకల్సి వినతిపత్రం అందజేసిన తమకు నేటికి ఏలాంటి ఫలితం లభించలేదని వారు తమ ఆవేదనను వ్యక్తంచేస్తున్నారు. 2021లో తీసుకువచ్చిన జి.ఓ. నెం.1038కింద వీరి జీతాలను రూ.22,750లకు పెంచారు. అయితే ఈ జి.ఓ.కొత్తగా విధుల్లో చేరిన వారికిమాత్రం కొత్త జి.ఓ. ప్రకారం జీతాలను చెల్లిస్తున్నారు. ప్రారంభంలో విధుల్లో చేరిన వారికి ఒక జి.ఓ. నెంబర్ కింద జీతాలు చెల్లించడం, మధ్యలో విధుల్లో చేరిన వారికి మరో జి.ఒ. నెం.కింద జీతాలు పెంచి చెల్లించడం ఏంతవరకు న్యాయమని పేషంట్ కేర్ సర్వీస్ ప్రొవైడర్ ఉద్యోగులు వాపోతున్నారు. అందరు ఒకే రకమైన ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ ఒకే రకమైన విధులు నిర్వహిస్తున్నప్పటికి జీతాల చెల్లింపులో పక్షపాతం చూపడం ఏంతవరకు సమంజమని వారు ప్రశ్నిస్తున్నారు. పెరుగుతున్న ధరలకు,అద్దె ఇళ్ళ ధరలను పరిగణలోకి తీసుకుని, తమకు పాత జి.ఓ. నెం.590 ప్రకారం నెలసరి జీతంను చెల్లించకుండా,2021లో జారీ చేసిన కొత్త జి.ఒ. నెం.1038ప్రకారం నెలసరి జీతం రూ.22,750ను చెల్లించి, తమను ఆర్థికంగా ఆదుకోవాలని పేషంట్ కేర్ సర్వీస్ ప్రొవైడర్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని మొరపెట్టుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఇదే ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న వారిని 2023లో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కె.సి.ఆర్. అసెంబ్లీ ఏన్నికలను దృష్టిలో పెట్టుకుని వారందరిని పర్మినెంట్ ఉద్యోగులుగా చేస్తూ తగిన నిర్ణయం తీసుకున్న విషయం అందరికి తెలిసిందే. తమనుకూడ ఆవుట్ సోర్సింగ్ నుంచి కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించి,తమ ఉద్యోగానికి పూర్తిస్థాయిలో భధ్రత కల్పించాలని, ఆసుపత్రుల్లో ఏస్సీ,ఏస్టీల బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేసి,ఆదుకోవాలని పేషంట్ కేర్ సర్వీస్ ప్రొరైడర్ ఉద్యోగులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డికి విన్నవించుకుంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి,ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎంతో బాధ్యతగా చాలీ చాలనీ జీతాలతో తమకు అప్పగించిన విధులను నిర్వహిస్తున్న పేషంట్ కేర్ సర్వీస్ ప్రొవైడర్ ఉద్యోగుల ఆర్థిక దుస్థితిని, మానవతాధృక్పథంతో స్పందించి, పాత జి.ఓ. 590ను రద్దుచేసి,ప్రస్తుతం తోటి ఉద్యోగులకు మాదిరిగానే, కొత్త జి.ఓ.నెం.1038కింద నెలసరి జీతాలను చెల్లించి ఆదుకునేందుకు తగిన దృష్టిని కేంద్రీకరిస్తుందా! లేదా!! ఆనేది ఏదురుచూడాలి. ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్న పేషంట్ కేర్ సర్వీస్ ప్రొవైడర్‌లు తమకు అప్పగించిన విధులను,వారి ఆర్థిక దుస్థితిని చూసి,సంబంధిత ఆసుపత్రి సూపరింటెండెంట్లుకూడా ప్రత్యేకంగా ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరికి,డి.ఎం.ఈ.లకు కొత్త జి.ఓ.కింద జీతాలను చెల్లించేవిధంగా తగిన సిఫారసు చేసినట్లు తెలిసింది. పేషంట్ కేర్ సర్వీస్ ప్రొవైడర్‌ల సాధక,బాధలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా,వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి,డి.ఎం.ఈ.లు పరిగణలోకి తీసుకుని,ఏవిధంగా వారిని ఆదుకుని,వారికి తగిన న్యాయం చేస్తుందో ఏదురుచూడాలి.

# నూతన కార్యవర్గ సభ్యులు కలసి మెలసి అభివృద్ధికి సహకరించాలి

## ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : నూతన కార్యవర్గ సభ్యులు కలసి మెలసి అభివృఎద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. ఆదివారం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేజ్ –2 నూతన కార్యవర్గం సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానందను కుత్బుల్లాపూర్ లోని వారి నివాస కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ నూతన కార్యవర్గ సభ్యులకు ముందుగా నా అభినందనలు, గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ డివిజన్ లో చేపట్టిన అభివృఎద్ధిని కొనసాగింపుగా రానున్న రోజుల్లో మరింత అభివృఎద్ధిని చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మా నగర్ ఫేస్ 2 రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం అధ్యక్షులు డి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎం. బుచ్చిరెడ్డి, కోశాధికారి కే. సంజీవ్ కుమార్, సలహాదారులు మురళి, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, విక్రం పిళ్లై, సివిఆర్ దుర్గాప్రసాద్, ఎం. మల్లారెడ్డి, శ్రీనివాస్ జైన్, సంయుక్త కార్యదర్శి గణేష్, వీరేష్, శోభన్ కుమార్ గౌడ్, స్వామి గౌడ్, సంజీవ్, పివిఆర్ కృఎష్ణ ప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శులు బిందు మాధవ్, దుర్గారెడ్డి, వినయ్, నర్సింగ్ రావు,



ఆంజనేయులు, హరి ప్రసాద్ రావు, సభ్యులు బ్రహ్మాచారి, వెంకటేశ్వర్లు, కుమార్, కృఎష్ణ, రాజన్న, శ్రీనివాస్, షఫీయుద్దీన్, అనిల్, శ్రీనివాస్ చారి, రాజిరెడ్డి, రవి, కేఏఎన్ చారి, టి. భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. రానున్న వేసవి కాలం దృఎష్టిలో ఉంచుకొన్ని మంచి నీటి సమస్యలు తలేతకుండా తగిన చర్యలు తీసుకుటునమన్ని కాప్రా డివిజన్ కార్పోరేటర్ స్వర్ణరాజు శివమణి అన్నారు. డివిజన్ పరిధిలోని సాయిరామ్ నగర్ కాలనీ బోర్ మెటార్ పడైపోవడంతో నీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నమని కాలనీ వాసలు కార్పోరేటర్ స్వర్ణరాజు దృఎష్టికి తీసుకురావడవంతో ఆదివారం కార్పోరేటరు స్వర్ణరాజు జలమండలి అధికారులు పరిశీలించ పడైపోయిన బోర్ మెటర్ను రిపేర్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ మెంబర్ మచ్చ శ్రీకాంత్ గౌడ్, నరేందర్ పాల్గొన్నారు.

# ఓలా ఎస్1పై భారీ డిస్కౌంట్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రముఖ ద్విచక్ర విద్యుత్ వాహనాల కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ తన ఎస్ 1 పోర్ట్ఫోలియో పై రూ.25 వేల వరకు తగ్గింపు ఇస్తున్నట్లు ప్రకటించింది.మార్చి 31 వరకు ఈ ఆఫర్ అందు బాటులో ఉంటుందని వెల్లడిం చింది. తన ఎస్ 1 ప్రో, ఎస్ 1 ఎయిర్, ఎస్ 1 ఎక్స్ ప్లస్ మో ధరలను వరసగా రూ.1,29, 999, రూ.1,04, 999, రూ.84,999 గా నిర్ణయిం చినట్లు పేర్కొంది. కొను గోలుదారులకు ఇదో సదవకాశ మని సంస్థ తెలిపింది.పరిశ్రమలోనే తొలిసారి తాము ఏనిమిదేల్లు లేదా 80 వేల కిలోమీటర్ల వారంటీని అందిస్తున్నట్లు ఓలా ఎలక్ట్రిక్ తెలిపింది.ఏప్రిల్ నాటికి దేశ వ్యాప్తంగా 600 సెంటర్లకు విస్తరించనున్నట్లు తెలిపింది.

## జాతి మనుగడ, అభివృద్ధి, భవిష్యత్తు కోసం..

# మాదిగలు బీజేపీకి అండగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి :**అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ సన్నాహ సమావేశానికి మందక్రిష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఉద్యమం తుది దశకు వచ్చిందన్నారు. అన్ని సందర్భాల్లో ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి, మాదిగలకు అండగా ఉన్న జి. కిషన్‌రెడ్డిని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలు అండగా ఉండాలన్నారు. రాజకీయంగా కిషన్ రెడ్డికి ఓటు వేసి ఆదరించాలని కోరారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఎస్సీ వర్గీకరణతో పాటు సమాజంలో అన్ని వర్గాల మానవీయ ఉద్యమాలు నిర్వహించిందన్నారు. నేడు అమలవుతున్న ఆరోగ్య శ్రీ, వృద్ధులు, వికలాంగులకు పెన్షన్‌తో పాటు బియ్యం పెంపు వంటి అనేక పథకాలు అమలవుతున్నాయంటే అది ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితమేనని గుర్తు చేశారు. మాదిగ దండోరా ఉద్యమం ఎప్పుడు న్యాయం, ధర్మం వైపు ఉంటూ ఉద్యమాలు చేసిందన్నారు. మీ అండతో ఈ స్థాయిలో ఉన్న తనకు నాడు సీఎంలు గా ఉన్న చంద్రబాబునాయుడు, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి, సీఎం జగన్మోహన్ రెడ్డిలు ఎం.పి. ఎమ్మెల్సీలు ఇచ్చి మంత్రిని చేస్తానని చెప్పినా జాతి ప్రయోజనం కోసం పదవులను తీసుకోలేదన్నారు. ఉమ్మడి రిజర్వేషన్ కారణంగా మాదిగలు విద్యా, ఉద్యోగ ఇతరత్రా రంగాల్లో తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని 1965 లో లోకూర్ కమీషన్, 1997 లో రాంచంద్రరాజు కమీషన్, ఉషామెహ్రా కమిటీలు స్పష్టం చేశాయన్నారు. ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందగలరన్నారు. బిడ్డల భవిష్యత్తు, జాతి మనుగడ, అభివృద్ధి కోసం బీజేపీ అభ్యర్థి జి. కిషన్ రెడ్డిని గెలిపించుకోవాలని సూచించారు.

# ఇబ్బందులు లేకుండా వ్యాపారాలు చేసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి :**అని తెలిపారు.కావున మీరే మీ ఆధీనంలో ఉన్న షెడ్లు తొలగించుకోవలని కోరారు.ఇలా చేయడం వల్ల ప్రజలకు ట్రాఫిక్ నుంచి విముక్తి కలుగుతుంది అని తెలిపారు.గతంలో ఎన్నికల సమయంలో జీ.హెచ్.ఏం.సీ.సిబ్బంది రోడ్డు ప్రక్కన ముందుకు వచ్చి షేడ్లు వేసుకున్న వాటిని తొలగిస్తామని తెలిపిన నేపధ్యంలో నేనే వద్దని తెలపడం జరిగింది అని తెలిపారు.కావున మీరే స్వతహాగా తొలగించి ట్రాఫిక్ సమస్యల నుంచి విముక్తి కలిగించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి,చెరుకు ప్రశాంత్ గౌడ్,సుర్వీ రాజు గౌడ్,సతీశ్,కవిత మరియు పలువురు వ్యాపారులు పాల్గొన్నారు..

# మహనీయుల సేవలు మరువలేనివి

**మొదటి పేజీ తరువాయి :** సావిత్రి భాయి పూలే 127వ వర్ధంతిని పురస్కరించుకొని సావిత్రి భాయి విగ్రహానికి పూల మాలలు వేసి ఆయన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల చదువు కోసం పాటు పడిన మహిళా చైతన్యమూర్తి, సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి కృషి చేసిన సంఘ సంస్కర్త సావిత్రి భాయి పేలే సేవలు ఈ సమాజం ఏనాటికి మరువదన్నారు. ఈకార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి కళ్లెం నర్సింహ్మారెడ్డి, కెకెసి రాష్ట్ర నాయకులు రాజశేఖర్‌రెడ్డి, డివిజన్ పార్టీ ఉపాధ్యక్షులు ఆలూరి పుల్లయ్య, పృద్వీరాజ్, నరసింహరావు, ఎర్ర మహేందర్, విఠల్‌రెడ్డి, రఘుపతి, ఆంజనేయులు, సాయి, ఉత్సవ కమిటి సభ్యులు మేడిగ శ్రీధర్, స్వామి, నాగరాజు, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నదామర చెరువులో 11 ఆక్రమణ, అక్రమ నిర్మాణాలు

**మొదటి పేజీ తరువాయి :**పరోక్షంగా సహకరించారని అన్నారు. చిన్నదామరకుంట చెరువులో అధికారాన్ని అడ్డం పెట్టుకొని గ్రామపంచాయతీ నుంచి జి ప్లస్ టు అనుమతులు తీసుకొని, జి ప్లస్ 5 అంతస్తులు నిర్మాణం ఎలా సాధ్యమైందన్నారు. వీటికి కాలేజీలకి అనుమతులు ఎలా ఇచ్చారని? అదేవిధంగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటే తప్పేందని ప్రశ్నించారు. ఇప్పటికైనా దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఎమ్మార్వో ని, ప్రస్తుత ఇరిగేషన్ ఏఈ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే బంధువు కావడంపై తక్షణమే చర్యలు తీసుకోని బదిలీ చేయాలని, హైకోర్టులో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్ జగన్ మాధవరావుని మార్చాలని, హైకోర్టులో కలెక్టర్, ఎమ్మార్వో, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ఎంఎల్ఆర్ కాలేజ్ కేసులో తక్షణమే ఇన్మిడ్ కావాలన్నారు. అదేవిధంగా చెరువులు ఆక్రమించుకున్న 11 అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, చెరువుల కబ్జాలపై క్రిమినల్ కేసు నమోదు చేయడమే కాకుండా, భవిష్యత్తులో ఎవరు కూడా చెరువుల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ పరిధిలో చెరువులు కబ్జాలపై గత బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల్లో మూడు పూలు ఆర్ కాయల్లాగా వర్ధిల్లిందని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నిజాంపేట కార్పొరేషన్ లో 22 చెరువులో 17 చెరువుల నందు ఆక్రమణలు ఉన్నాయని వాటిని తొలగించాలని కోరారు. అదేవిధంగా ఎర్రకుంట చెరువులో ఆక్రమణ అక్రమ నిర్మాణంపై ఇప్పటివరకు చర్యలు తీసుకోవాలని బిజెపి ప్రధాన కార్యదర్శి బిక్షపతి యాదవ్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సెక్రటరీ అరుణ్ రావు, కిసాన్ మోర్చా అధ్యక్షులు ప్రసాద్ రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సతీష్ కృఎష్ణ, ట్రేడర్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, 29వ డివిజన్ అధ్యక్షులు సచిన్, ఖమ్మం సీనియర్ నాయకులు వీరెల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులను స్మరించుకుందాం

● వారి చూపిన మార్గంలో పయనిద్దాం ● మంచి సమాజం నిర్మాణం కోసం పని చేద్దాం

● అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సమాజ హితం కోరుతు సామాజిక సేవ చేస్తు దేశ అభివృద్ధితో పాటు దేశ ప్రజల అభ్యున్నతి కోసం పాటు పడిన మహనీయులను స్మరించుకుంటు వారు చూపిన సన్మార్గంలో పయనిస్తు మంచి సమాజ నిర్మాణం కోసం నేటి యువత ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం తెలిపారు. సామాజిక ఉద్యమ కారిణి, సంఘ సంస్కర్త సావిత్రిభాయి పూలే వర్దంతిని పురస్కరించుకొని ఎల్బీనగర్‌లో ఉన్న ఆమె విగ్రహానికి కౌలె జగన్నాదం పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు దేశం కోసం ఎంతో మంది మహానుభావులు తమ జీవితాలను ఫణంగా పెట్టి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం శ్రమించారని అలాంటి వారి త్యాగాలను మరువకుండా వారి స్పూర్తితో పేదల అభివృద్ధి కోసం నేడు యువత తమ వంతు కృషి చేయాలన్నారు.

# జేమ్స్ డైసన్ అవార్డు- 2024కు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం,

## మార్చి 6 నుంచి జూలై 17 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం.

హైదరాబాద్,మేజర్ న్యూస్ : అంతర్జాతీయ విద్యార్థి డిజైన్ ఇంజినీరింగ్ పోటీ ది జేమ్స్ డైసన్ అవార్డ్ కు,జేమ్స్ డైసన్ ఫౌండేషన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.ఇది వాస్తవికప్రపంచ సమస్యను పరిష్కరించే సరికొత్త ఆవిష్కరణల కోసం పోటీని నిర్వహిస్తోంది. యువ ఆవిష్కర్తల ఆలోచనలు ప్రపంచంపై ప్రభావాన్ని చూపిస్తాయి. అన్ని ఇంజనీరింగ్ డిజైన్ రంగానికి చెందిన విద్యార్థులు ,ఇటీవలే పట్టభద్రులైన విద్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. క్యాన్సర్ నిర్ధారణ నుంచి ప్రకృతి వైపరీత్యాల వరకు ప్రపంచ సమస్యలను పరిష్కరించే ప్రతిష్టాత్మక డిజైన్లను పోటీకి పంపించుకునేందుకు అవకాశం ఉంటుంది. అంతర్జాతీయ సుస్థిరతను చూపించిన గత విజేతలలో యుద్ధ ప్రాంతాల నుంచి క్షతగాత్రు లను రక్షించేందుకు,ముంజేతిని కదిలించేందుకు వైకల్య సమస్యలు ఉన్న వ్యక్తుల కోసం రూపొందిం చిన కంప్యూటర్ ను, హ్యాండ్స్-ఫ్రీ నియంత్రణను పొందేందుకు తల కదలిక ఆధారిత మౌస్ తయారు చేసిన వారు ఉన్నారు. ఈ పోటీలను 2005లో ప్రారంభించగా, ఇప్పుడు ః1 మిలియన్ కన్నా ఎక్కువ ప్రైజ్ మనీని 400 మంది యువ ఆవిష్కర్తలకు వితరణ చేసి మద్దతు ఇచ్చింది. గత ప్రపంచ విజేతలలో మూడింట రెండు వంతుల కన్నా ఎక్కువ మంది తమ ఆలోచనలకు వ్యాపార రూపాన్ని అందించారు. అంతర్జాతీయ విజేత గ్లోబల్ సస్టెన బిలిటీ విజేత వారి తదుపరి కార్యాచరణలకు మద్దతుగా రూ.30 లక్షలు అందుకుంటారు. కాగా, అవార్డులను ప్రదానం చేస్తున్న 30 దేశాలలో ప్రతి జాతీయ విజేతకు రూ.5 లక్షలు అందిస్తారు. వ్యవస్థాపకుడు చీఫ్ ఇంజనీర్ సర్ జేమ్స్ డైసన్ మాట్లాడుతూ,ప్రపంచానికి ఎక్కువ మంది వ్యక్తులు అవసరం-సమస్య-పరిష్కారాలు, మన కాలంలోని సమస్యలను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్న గ్రాండ్స్టాండర్లు కాదు.ప్రతి ఏటా జేమ్స్డైసన్ అవార్డు యువకులకు వారి వైద్య పర్యావరణ ఆవిష్కరణలతో పాటు మరెన్నింటికో వేదికను అందిస్తోంది. ప్రజల జీవితాలను మెరుగుపరచడం లో సహాయపడే తెలివైన ఇంజనీరింగ్ సూత్రాల అనువర్తనమైనా పురోగతికి దారితీసే వారి తప్పు ఆలోచనఅయినా అన్నింటికీ అండగా నిలుస్తోంది. ఈ ఏడాది అవార్డు ఎలాంటి కొత్త ఆవిష్కరణలను తెస్తుందో చూడాలని నేను ఎదురుచూస్తున్నాను! అని పేర్కొన్నారు. చక్కని దరఖాస్తు అంటే ఏమిటి?: అత్యుత్తమ ఆవిష్కరణలు మన భూగోళంపై ప్రభావాన్ని చూపించే వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరిస్తాయి. వారు స్పష్టమైన, తెలివైన పరిష్కారాలను అందిస్తారు. విజయవంతమైన గత విజేత, ప్రవీణ్ కుమార్, చెన్నైకి చెందిన ఇంజనీర్.అతని ఏకైక ఆవిష్కరణ మౌస్వేర్ కోసం - ఎగువ అవయవాల వైకల్యం ఉన్న వ్యక్తుల కోసం రూపొందించబడిన కదలిక-ఆధారిత సాంకేతికత. తల కదలికల శక్తిని ఉపయోగించడం ద్వారా,ఈ సాంకేతికత స్మార్ట్ పరికరాలనియంత్రణ ను అనుమతిస్తుంది. వ్యక్తులు డిజిటల్ పరికరాల తో శ్రమ రహితంగా పరస్పరం వ్యవహరించేలా చేస్తుంది.అవార్డును గెలుచుకోవడం పై మౌస్వేర్ ఆవిష్కర్త ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, వైకల్యాలున్న వ్యక్తుల కోసం అడ్డంకులను ఛేదించి,డిజిటల్గా స్వతంత్రంగా మారడానికి వారిని శక్తివంతం చేయాలనే కోరికతో మౌస్వేర్ పుట్టింది. జేమ్స్ డైసన్ అవార్డును గెలుచుకోవడం ఒక గొప్ప గౌరవం.ఇది మా లక్ష్యాన్ని అత్యుత్తమం గా ముందుకు నడిపిస్తుంది.ఇది మా శ్రమను ధృవీకరించడమే కాకుండా మౌస్వేర్ సామర్థ్యాన్ని ఇతరులకు అందించేందుకు మాకు ప్రపంచ వేదికను కూడా అందిస్తుంది. ఈ గుర్తింపుతో, మా పరిధిని విస్తరించాలని, ప్రపంచవ్యాప్తంగా సాధ్యమైనంత ఎక్కువ మందికి అందుబాటులోకి తీసుకురావాలని మేము కోరుకుంటున్నామని తెలిపారు.

మౌసెవర్ అనేది ఎగువ అవయవ వైకల్యం ఉన్న వ్యక్తుల కోసం రూపొందించబడిన కదలిక-ఆధారిత సాంకేతికత.తల కదలికల శక్తిని ఉపయోగించడం ద్వారా, ఈ సాంకేతికత స్మార్ట్ పరికరాల నియంత్రణను అనుమతిస్తుంది. ఆ వ్యక్తులు డిజిటల్ పరికరాలతో శ్రమరహితంగా పరస్పరం వ్యవహరించేలా చేస్తుంది. ప్రైజ్ మనీ మారకపు రేటుకు లోబడి ఉంటుంది, వివిధ విభాగాల్లో నిపుణులైన డైసన్ ఇంజనీర్ల బృందం జాతీయ విజేతలు, రన్నరప్లు గ్లోబల్ టాప్ 20కి ఎంపిక చేయబడతారు.

అందులో నుంచి అంతిమ విజేతలను సర్ జేమ్స్ డైసన్ స్వయంగా ఉత్తమమైన వాటిని ఎంచుకుంటారు. జాతీయ విజేతలను సెప్టెంబరు 11న, గ్లోబల్ టాప్ 20 షార్ట్లిస్ట్ అక్టోబర్ 16న గ్లోబల్ విజేతలను నవంబర్ 13న ప్రకటిస్తారు. .

# 'కణిక' ఆత్మీయ సత్కారాలు



వినీల విజయదుర్గ రచయిత్రి,సత్యనీలిమ రచయిత్రి, స్వరూప వెల్‌నెస్ కోచ్ ,అఖిల రాజేశ్ వెల్‌నెస్ కోచ్‌లను 'కణిక 'సాహిత్యం,సామాజిక సేవ విద్యారంగ వేదిక ఆధ్వర్యంలో ఆత్మీయంగా సత్కరించారు.మహిళాదినోత్సవం పురస్కరించుకుని ప్రైవేట్ ఉపాధ్యాయులు, సాహితీవేత్తలు, వివిధ రంగాల ప్రతిభావంతులైన మహిళలను సత్కరించారు ఈ కార్యక్రమాన్ని కణిక వ్యవస్థాపకురాలు రమాదేవి కులకర్ణి కవయిత్రి నిర్వహించారు.
-ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్

# సస్పెండెడ్ మాజీ ఎస్. ఐ .బి డిఎస్పి ప్రణీత్ రావు పైన కేసు నమోదు

### పంజాగుట్టలో ప్రణీత్ రావు పైన ఫిర్యాదు చేసిన ఎస్ఐబి అధికారులు



సోమాజిగూడ/మేజర్ న్యూస్:గత బి.అర్.ఎస్ ప్రభుత్వ హయాంలో చట్ట విరుద్ధం గా ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడి ప్రతిపక్ష పార్టీల నాయకుల మాటలను రహస్యంగా రికార్డు చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఎస్ఐబీ మాజీ డీ.ఎస్.పీ ప్రణీత్ రావుతో పాటు మరికొంత మంది మీద నాన్ బెయిలబుల్ సెక్షన్ ల కింద పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ ఐ బీ అదనపు ఎస్పీ డీ.రమేష్ పిర్యాదు లో పేర్కొన్న ఆరోపణల ప్రకారం ఎస్ఐబీ కార్యాలయంలో కీలక సమాచారం ఉన్న హార్డ్ డిస్కులు ,కంప్యూటర్లను ఎవ్వరికి తెలియకుండా ప్రణీత్ రావు ధ్వంసం చేసారనిపేర్కొన్నారు. ప్రత్యేకంగా 17 సిస్టమ్స్ ను గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసుకుని రహస్య సమాచారం సేకరించినట్లు పిర్యాదు లో పేర్కొన్నారు.అంతేకాకుండా ఈ విషయంలో గతం లోనే ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత గా వున్నవుడు గత ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు.దీంతో ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత తన వద్ద ఉన్న సమాచారనీ ఇతర హార్డ్ డిస్కులలోకి మార్చుకున్న ప్రణీత్ రావు ,ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన హార్డ్ డిస్క్ లను ధ్వంసం చేసినట్లు అదనపు ఎస్పీ తన పిర్యాదు లో పేర్కొన్నారు. అంతే కాకుండా సీసీ కెమెరాలు ఆఫ్ చేసి సాక్ష్యాలు తారుమారు చేసినట్లు గుర్తించిన ఎస్ ఐ బీ అధికారులు పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసి ప్రణీత్ రావుతో పాటు అతడికి సహకరించిన అధికారుల పైన కూడా లోతైన విచారణ చేయాలని కోరారు. అదనపు ఎస్పీ ఇచ్చిన పిర్యాదు మేరకు ప్రణీత్ రావు తో పాటు అతనికి సహకరించిన వారి మీద భారతీయ శిక్షా స్మృతి లోని సెక్షన్ ల ప్రకారం 409, 427, 201, 120(బీ), ప్రభుత్వ ఆస్తుల ను ధ్వంసం చట్టం తో పాటు ఐటీ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలిసులు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలి

### కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్ న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్ గణేష్ మండపం పార్కులో ఆదివారం పార్థివ్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పార్థివ్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించడం చాలా సంతోషకరం అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. ఇందులో టీబీ, ఆస్తమా మరియు బీ పి షుగర్ థైరాయిడ్, పల్మనరీ ఫంక్షన్ టెస్ట్, జిఆర్ బిఎస్ స్మోకర్ టెస్ట్, ఉచిత పరీక్షలతో పాటు మందులను కూడా పంపిణీ చేస్తారని అన్ని టెస్టులు చేసి వారికి సూచనలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, సంజీవనేత, వెంకటేశ్వర్లు, రమణ, లక్ష్మి, అమ్ములు, తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతీనగర్ కాలనీలో నూతన సిసి రోడ్డు పనులను

### పరిశీలించిన కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని పద్మావతినగర్ కాలనీలో నూతన సిసి రోడ్డు పనులను కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఈసందర్బంగా కార్పోరేటర్ సూచించారు. రోడ్డు నిర్మాణం అనంతరం రోడ్డుకు వాటర్ క్యూరింగ్ ఎక్కువగా చేయాలని గుత్తేదారుకు సూచించారు. కాలనీలలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కాలనీ వాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్టిప్రోలు రవికుమార్, చిన్నయాదవ్, వెంకట్‌రెడ్డి, రామాంజనేయులు, మధు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## గొంటం బండ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన

### టి.డి.పి.జాతీయ ప్రచార కార్యదర్శి జె. దశరథ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఏడుపాయల వన దుర్గామాత జాతర ముగింపు ఊరేగింపులో ప్రధాన ఘట్టంగా నిలిచిన గొంటం బండ్ల ఊరేగింపు కార్యక్రమంలో సుమారు 50నుంచి 60 గ్రామాలనుంచి వచ్చిన గొంటం బండ్ల ఊరేగింపు కార్యక్రమంలో టి.డి.పి. జాతీయ ప్రచార కార్యదర్శి జె. దశరథ్ పాల్గొని గొంటం బండ్లకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.

# మహిళ పోషించని రోల్ లేదు. ఆమె శక్తి అపరిమితం

## డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్









నిజాంపేట్ మేజర్ న్యూస్ : మహిళ పోషించని రోల్ లేదు, ఆమె శక్తి అపరిమితమని, ఉద్యోగ, వ్యాపారాలలో తమకు తామే సాటిగా దూసుకుపోతున్న మహిళ యొక్క గొప్పతనం ఎంత చెప్పినా తక్కువేనని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. ఆదివారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ సప్తపది ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చలసాని భారతి, ఆదర్శ ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, 7వ డివిజన్ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని భవిష్యత్తులో ఇంకా ఎన్నో రంగాల్లో విజయం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గురుడు శ్రీలత, సుజాత రెడ్డి, వాణి, రాజేశ్వరి, నాగలక్ష్మి,నళిని అదుసుమిల్లి, మాధవి, పద్మ, శిరీష, శోభ, సరళ, కుమారి, రేఖ రాజు తదితరులు పాల్గొన్నారు.

# యోగా అనేది ఒక జీవన విధానం

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : సాంకేతికత, ఆధునికత పేరుతో అభివృఎద్ధి దిశగా దూసుకెళుతున్నా.. ఆరోగ్య విషయంలో మనిషి నానాటికీ దిగజారిపోతున్నాడని, యోగా అనేది ఒక జీవన విధానం, యోగాను నెమ్మదిగా మన జీవితంలో చేర్చుకుంటే దైనందిన జీవితంలో ప్రశాంతమైన జీవితాన్ని పొందవచ్చని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. ఆదివారం షాపూర్ నగర్ కు చెందిన శివ శక్తి ధ్యాన యోగా మాస్టర్ పూర్ణ సాయి శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. జనవరిలో తమిళనాడులో జరిగిన ఖేలో ఇండియా ఉమెన్స్ యోగాసన లీగ్ సౌత్ జోన్ పోటీలకు తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయ నిర్ణేతగా తెలంగాణ నుండి వెళ్లారు. తక్కువ వయసులో వెళ్లిన పూర్ణ సాయిని ఎమ్మెల్సీ అభినందించారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే



కాప్రా, మేజర్ న్యూస్.. చర్ల పల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ డీమార్ట్ వద్ద పోచమ్మ గుడిలో ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ పోచమ్మ తల్లి దీవెనలతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో హనుమంత, మహేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : భగత్ సింగ్ నగర్ సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తూనే, ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు కృాఎషి చేస్తామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టీ. లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో 128 చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానందను కలిసి కాలనీలోని మినీ వాటర్ ట్యాంక్ బాగు చేయుట, అంతర్గత సీసీ రోడ్ల సమస్యలను పరిష్కరించి కాలనీ అభివృాఎద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులతో అభివృాఎద్ధి పరచామని, అదేవిధంగా నగర్లోని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఇంకా ఏమైనా సమస్యలు మిగిలిపోయి ఉన్నట్లయితే త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి. సత్యం, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జే. వెంకటేష్, మహిళా నాయకురాలు శ్యామల, యువ నాయకులు ప్రేమ్, శ్రీనివాస్ రెడ్డి, హరిహర రావ్, శ్రీనివాస్, కుమార్ గౌడ్, బీసీ వెంకటేష్ గౌడ్, నందు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్ఆర్టీసీ వేతనాలు పెంపుతో మాదాపూర్‌లో మిన్నంటిన సంభురాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఆర్ టిసి ఉద్యోగుల వేతన సవరింపుతో ఉద్యోగులు అనందోత్సవాల్లో మునిగిపోయారు. ఈ సందర్భంగా మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ దేవావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో మాదాపూర్ లో ఆర్ టీసీ ఉద్యోగులతో కలిసి స్వీట్లు పంచుకుని సంభరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆర్టీసీ కార్మికులతో కలసి సంబరాలు నిర్వహించుకోవలని, ఐఎన్ టియూసీ కార్మిక సంఘం నాయకులు తెలంగాణలోని ప్రతి టిఎస్ ఆర్ టిసి డిపో ఎదుట మిఠాయిలు పంచి బాణాసంచా కాల్చి తమ ఆనందాన్ని మీడియా మిత్రులతో పంచుకోవాలనీ తెలిపారు.ఈ కాంగ్రేస్ ప్రభుత్వం విజయానికి గుర్తుగా ఫెక్సీ/ బ్యానర్లను ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి టి ఎస్ ఆర్ టీసీ కార్మికులు ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలియజేస్తూ పాలాభిషేకాలతో కార్మిక సంఘాల నాయకులు, అధికారులు హైదరాబాద్ బస్ భవన్ లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి సన్మాన కార్యక్రమం నిర్వహించి కృాఎతజ్ఞతలు తెలపాలనీ, కాంగ్రేస్ సోషల్ మీడియా సైనికులు టి ఎస్ ఆర్ టీసీ కార్మికుల ఆనందాన్ని పంచుకొని సంబంధిత వీడియోలను సామజిక మాధ్యమాలలో పంచుకోవాలనీ,కాంగ్రేస్ మానిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందున టి ఎస్ ఆర్ టీసీ కార్మికబృాఎందం గాంధీ భవన్ కు వచ్చి పార్టీ నాయకత్వంనికి ధన్యవాదాలు తెలియజేయాలనీ అన్నారు.

# భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటించాలి

## డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : గోవును ప్రేమించడం, గో సేవ చేసుకోవడం, వందే గోమాతరం అంటూ నినదీస్తూ భారతీయ సంస్కృాఎతి, సంప్రదాయాలను పాటించినప్పుడే, భారత దేశంలో భారతీయ సంస్కృాఎతి నిలబడి నిలదొక్కుకుంటుందని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. ఆదివారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ గోశాలలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, 7వ డివిజన్ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ లు కుటుంబ సమేతంగా గోసేవ చేసుకున్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ గోశాల అభివృాఎద్ధికి, నిజాంపేట్ మార్కెట్ మిత్ర మండలి వారికీ ఎటువంటి అవసరం వచ్చిన ఎల్లప్పుడు తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎండాకాలం వచ్చేసింది మీ ఇంటి ఆవరణలో ఒక పాత్రలో నీటిని ఉంచి, పక్షుల దహన్ని తీర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మార్కెట్ మిత్ర మండలి సభ్యులు, మార్వాడి పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలి : శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకొని సన్మార్గంలో నడువాలని, దేవాలయాల అభివృాఎద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ పిలువునిచ్చారు. ఆదివారం గాజులరామారం పరిధి, మెట్కాన్ గూడ లోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ నెల 13 వ తేదీన జరిగే ఆలయ పునర్నిర్మాణ, అన్నదాన సత్ర నిర్మాణ భూమి పూజ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేయాలని ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు.

# ముగిసిన మెపా నాలుగవ రాష్ట్ర స్థాయి సమావేశం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బొగ్గులకుంటలోని బీసీసీఇ ( భవన్) లో మెపా ( ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం) నాలుగవ రాష్ట్ర స్థాయి సమావేశం మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వులి దేవేందర్ ముదిరాజ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ లను సన్మానించి , సావిత్రి బాయ్ వులే వర్ధంతి సంధర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం నూతన అధ్యక్షులు గా వులి దేవేందర్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా బొట్లపల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్ ను,గౌరవ అధ్యక్షులు గా బోయిని జగన్ మోహన్ ముదిరాజ్ ను ఆర్థిక కార్యదర్శి గా కోల కరుణాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మొత్తం 50 మంది రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా ఎన్నుకున్నారు.అనంతరం నూతన అధ్యక్షులు వులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ. .. జాతి బిడ్డలు అనేక దశాబ్దాలుగా కోట్లాడుతూ ఎదురుచూస్తున్న రిజర్వేషన్ బీసీ డీ నుండి బీసీ ఏ సమస్య ను ప్రభుత్వం పరిష్కారం చేయాలని డిమాండ్ చేసారు. బీసీ ఏ రిజర్వేషన్ లేక ముదిరాజ్ యువత ఉద్యోగ రంగంలో అడుగుపెట్టలేని పరిస్థితి దాపురించింది అని ఆవేదన వ్యక్తం చేసారు. యువత ఉద్యోగ ఉపాధి రంగాల్లో అందివచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని సమాజంలో ఉన్నత స్థానంలో ఉండాలని సూచించారు. చిన్న పెద్ద ఉద్యోగాల్లో ఉన్న ముదిరాజ్ ఉద్యోగులు, ప్రొఫెషనల్ రంగాల్లో ఉన్నవారు మన జాతి బిడ్డలకు ప్రోత్సాహం అందించాలని పిలువునిచ్చారు. మెపా ముదిరాజ్ బిడ్డల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తుందని, ఇందులో భాగంగా ముదిరాజ్ కులబందువుల

**▶▶ మహిళా మణులకు ఘన సత్కారం**

**▶▶ నూతన రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక**

ప్రయోజనాల కోసం ఎంతవరకైనా కొట్లాడుతుందని అన్నారు. బీసీ డి, నుంచి బీసీ ఏ సాధన కోసం అవసరం అయితే మెపా ఆధ్వర్యంలో అమరణ నిరాహార దీక్ష చేయడానికి అయినా వెనుకాడే ప్రసక్తే లేదనీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొట్ల పల్లి సంజీవన్ మాట్లాడుతూ.. ముదిరాజ్ ల విద్య, ఉద్యోగ, సాధికారతే లక్ష్యంగా పని చేస్తున్న మేపా పై ఎంతమంది ఎన్ని నిందలు వేసిన.. జాతి అభివృాఎద్ధి కోసం వేనుకడుగు వేసే అలోచించనే లేదని అన్నారు. కుట్రలు చేసేవారికి ముదిరాజ్ జాతి బుద్దిజీవులే బుద్ది చెబుతారని అన్నారు.గౌరవ అధ్యక్షులు జగన్ మోహన్ ముదిరాజ్ మాట్లాడుతూ .. జాతి అభివృాఎద్ధి ఐక్యత కోసం నా వంతు కృాఎషి చేస్తానని అందుకు అందరికీ కలువుకుని ముందుకు వెళతామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, మెపా నాయకులు ,సభ్యులు దాసరి వీరన్న,నర్సింహులు, వెంకటయ్య,విజయ్ కుమార్,వేణుగోపాల్,చిరంజీవి,రామాంజనేయులు, కృాఎష్ణ, దాసరి వీరన్న రామ కృా ఎష్ణ,వ౦దు,కు౦వార్,స్వామి,వె౦కన్న,జ్యోతి, స్వప్న,శ్రీలత లతో పాటు 300 మంది పాల్గొన్నారు.

## ట్రస్మా కూకట్‌పల్లి మండల నూతన కార్యవర్గం ఎన్నిక



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ట్రస్మా కూకట్ పల్లి మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు సూచించిన ఎన్నికల నియమావళిని పాటిస్తూ సుమారు 60 మంది సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుని ప్రకటించారు. ట్రస్మా కూకట్ పల్లి మండల చైర్మన్ గా సురభి రవీందర్ రావు, సలహాదారు గుండడి అశోక్, అధ్యక్షుడు డొల్ల మల్లేష్, ప్రధాన కార్యదర్శి యద నరేందర్, కోశాధికారి చింతలగారి వెంకట్ స్వామి నియమితులయ్యారు. ట్రెస్మను మరింత బలోపేతం చేస్తామని నూతన కార్యవర్గం ఈ సందర్భంగా పేర్కొన్నారు. తమను ఎన్నుకున్న సబ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున సభ్యులు పాల్గొన్నారు.

## మతసామరస్యంపై ఏలుగెత్తి చాటిన ఆల్ ఇండియా రక్షా సేన ఆధ్వర్యంలో బాయ్ చారా యాత్ర




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃసమసమాజం నిర్మాణం జరగాలని, మతసామరస్యానికి ప్రత్యేక పీటం వేయాలంటూ ఆదివారం నగర శివారు ప్రాంతంలోగల ఎల్బీనగర్ చౌరస్తానుంచి సైఫాబాద్‌లోని పార్టీ కార్యాలయానికి ఆల ఇండియా నేషనల్ రక్ష సేనా పార్టీ ఆధ్వర్యంలో బాయ్ చారా పేరుతో నిర్వహించిన యాత్రకు విశేష స్పందన లభించింది. హిందూ–ముస్లీం,సిఖ్,ఇసాయిలు భాయి భాయి అంటూ నినాదాలు చేస్తూ,పార్టీ అగ్ర నేతలు ముందుకు నడుస్తూ సర్వమతాల సారంశం ఒక్కటేననిన వారు గట్టీగా గర్వించారు. మతసామరస్యానికి భంగంకలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు పార్లమెంట్‌లో కఠినమైన చట్టాన్ని రూపొందించాలని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ షాహెద్ ఖాన్, జాతీయ అధ్యక్షులు జి. రామకృష్ణలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల్లో చైతన్యంవస్తే సార్ధ చింతనతోకూడిన రాజకీయాలకు,వ్యవస్థకు చెక్ పెట్టవచ్చని వారు చెప్పారు. తమ పార్టీ సభ్యత్వ నమోదు కొనసాగుతుందని, తమ వద్ద సభ్యత్వం తీసుకోవల్సినవారు ముందుకువచ్చి,ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. నాలుగు నెలలక్రితం ప్రారంభించిన ఆల్ ఇండియా నేషనల్ రక్ష సేన పార్టీకి స్థానిక ప్రజలనుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ఈసారి జరిగే ఏన్నికల్లో తమ పార్టీ ఢిల్లీ,మహరాష్ట్ర,తెలంగాణ,హర్యానా,వంటి ఇతర రాష్ట్రాల్లో పోటీ చేస్తుందన్నారు. తమ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకివెళ్ళి బాగా ప్రాచుర్యం కల్పిస్తామని షాహెబ్‌ఖాన్,రామకృష్ణలు తెలిపారు. ఈ యాత్రలో పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు,అభిమానులు,సభ్యులు పాల్గొన్నారు.

### లవ్ ఫర్ కౌ ఫౌండేషన్-సనాతన్ హిందూ సంఘల సంయుక్త ఆధ్వర్యంలో

# గోమాతకు సామూహిక హారతి కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃలవ్ ఫర్ కౌ ఫౌండేషన్, సనాతన్ హిందూ సంఘల సంయుక్త ఆధ్వర్యంలో గోమాతకు సామూహిక హారతి కార్యక్రమంను నిర్వహించారు. లోయర్ ట్యాంక్‌బాండ్‌లోగల భాగ్యనగర్ గోశాలలో మహాహారతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జంట నగరంలోని వివిధ గోశాలలనుంచి నిర్వాహకులు తరలివచ్చారు. గోమాతను రాష్ట్ర మాతగా గుర్తించాలని,గో వంశాన్ని రక్షించాలనే గొప్ప ఉద్దేశ్యంతో గోమాతకు సామూహిక మహాహరతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి.హెచ్.పి. జాతీయ సమితి కార్యదర్శి మహేంద్ర వేదిక్,ఆర్.ఎస్.ఎస్. తెలంగాణ ప్రాంత సంయోజకులు లింగం శ్రీధర్,సినీ నటుడు సుమన్,తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార్ పరిషత్ బోర్డు సభ్యులు స్వామి కమలేష్ మహరాజ్,లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్,ట్రస్టీ రిధేష్ జాగిర్దార్,రంజనా షా, డా. ఎం. చౌదరి,భారతీయ ప్రాణిమిత్ర మంచ్ అధ్యక్షులు జస్‌రాజ్ శ్రీశ్రీమల్, బి.జె.పి. హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాధవిలత,ద్వారకా మిశ్రా,బాలకృష్ణ గురుస్వామి,గీతేష్ కాంటే,ఆశోక్ రాంపురియా,ముఖేష్ చౌహాన్,ప్రవీణ్ వాణిగోథా,తరుణ్ మెహతా,డా. జిగ్నేష్ గోకాని,మంజుల, శ్రీదేవి,రత్నలక్ష్మి మిశ్రా,రేణుకా చౌహాన వరలక్ష్మి, దీపా అవస్థీ,మేఘనా జైన్, పరమేశ్వరి శర్మ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులందరు గోమాతకు మహా హారతి ఇచ్చారు.

# ప్రధాని నరేంద్ర మోడీకి చేవెళ్ల ఎంపి సీటును బహుమతిగా ఇవ్వాలి





హైదరాబాద్, మేజర్‌న్యూస్ఃరానున్న లోక్ సభ ఎన్నికల్లో భాగంగా ఈరోజు ఆరమైసమ్మ దేవాలయంలో చేవెళ్ల నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి శ్రీ కొండ విశ్వేశ్వరరెడ్డి గారి ప్రచారం రథాలకు రాజేదన్రగర్ బీజేపీ నాయకులు పూజ చెయ్యడం జరిగింది. పార్టీ కార్యకర్తలు సమిష్టిగా బీజేపీ విజయానికి కృాఎషి చేయ్యాలని, జై బీజేపీ, జై మోడీ నినాదాలతో హోరెత్తించారు, ఈ సందర్భంగా చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డిని గెలిపించి ప్రధాని నరేంద్ర మోడీకి బహుమతిగా ఇవ్వాలని పిలువునిచ్చారు.

మల్లారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్; మల్లేష్ యాదవ్, మహేష్ యాదవ్, అంజన్ కుమార్, మహా లింగం, కొండా గౌతమి రెడ్డి, కొండా అపర్ణా రెడ్డి, ఇతర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రస్మా మేడ్చెల్ జిల్లా కమిటీ నియామకం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి పర్యవేక్షణలో ఆదివారం మేడ్చల్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల నాగరాజు , ప్రధాన కార్యదర్శి గుంజడి అశోక్, కోశాధికారి కందునూరి పరశురామ్ గౌడ్ లు 2024–26 గాను ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ ఎన్నికలలో ఎలక్షన్ ఆఫీసర్గా ట్రస్మా స్టేట్ చీఫ్ అడ్వైజర్ శ్రీ యాదగిరి శేఖర్ రావు , అబ్జర్వ్ గా కే ఇన్నా రెడ్డి వ్యవహరించారు. ఈ ఎన్నికలలో జిల్లా వ్యాప్తంగా సుమారు 268 మంది పాఠశాల కరస్పాండెంట్స్, అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ,కోశాధికారులతో పాటుగా రాష్ట్ర సీనియర్ నాయకులు నల్లా భాస్కర్ రెడ్డి, భీష్మ రెడ్డి, రామకృాఎష్ణ , సురభి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మెదడు గాయాలతో ఏటా 1.5 లక్షల మంది మృతి

● మరో 5 లక్షల మందికి తీవ్ర గాయాలు ● రహదారి భద్రతపై అవగాహన అవసరం ● బ్రెయిన్ అండ్ స్పైన్ సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన పరుగు ● పాల్గొన్న ట్రాఫిక్ డీసీపీ, పలువురు వైద్య ప్రముఖులు, బ్యాడ్మింటన్ స్టార్ సాయిప్రణీత్







హైదరాబాద్ ,మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదాల్లో మెదడుకు గాయాలు కావడం వల్ల ప్రతియేటా లక్షన్నర మరణాలు సంభవిస్తుండగా, కనీసం మరో 5 లక్షల మందికి పైగా తీవ్రంగా గాయపడి జీవితాంతం ఇబ్బందులు పడుతున్నారని పలువురు ప్రముఖులు ఆందోళన వ్యక్తం చేశారు. తలకు అయ్యే గాయాలపై అవగాహన కోసం ఆదివారం నగరంలోని నెక్లెస్ రోడ్డులో గల సంజీవయ్య పార్కు నుంచి ఒక అవగాహన పరుగు నిర్వహించారు. ఆదివారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం 8.30 వరకు కొనసాగింది. నిమ్స్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ ఎన్. బీరప్ప, ట్రాఫిక్ డీసీపీ ఎన్. అశోక్ కుమార్, బ్రెయిన్ అండ్ స్పైన్ సొసైటీ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ కేవీఆర్ శాస్త్రి,కార్యదర్శి ప్రొఫెసర్ మానస్ పాణిగ్రాహి,నిమ్స్ ఆస్పత్రి న్యూరోసర్జరీ విభాగాధిపతి ప్రొఫెసర్ సుచంద భట్టాచార్జీ, భారత బ్యాడ్మింటన్ క్రీడాకారుడు,అర్జున అవార్డు గ్రహీత బి. సాయిప్రణీత్,పలువురు న్యూరోసర్జన్లు, న్యూరోసైన్స్ నిపుణులు తదితరులు ఈ పరుగు లో పాల్గొని మెదడుకు అయ్యే గాయాలపై అవగాహన కల్పించారు. అంతకుముందు జరిగిన కార్యక్రమంలో వైద్య నిపుణులు, ట్రాఫిక్ డీసీపీ, సాయిప్రణీత్ తదితరులంతా నగరంలోను,దేశ వ్యాప్తంగా తరచు జరుగుతున్న రోడ్డు ప్రమాదాల పై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయడంతో పాటు,ఏదైనా ప్రమాదం సంభవిస్తే వెంటనే ఏం చేయాలన్న విషయాలనూ తెలిపారు. మెదడుకు గాయమైతే ఏం జరుగుతుంది,ఎంత తొందరగా ఆస్పత్రికి తీసుకెళ్లాలి, ఎలాంటి లక్షణాలుంటే వెంటనే జాగ్రత్తపడాలి అనే వివరాలు తెలిపారు. కొన్ని సందర్భాలలో పైకి ఎలాంటి గాయం కనిపించకపోయినా, మెదడు లోపలి భాగాలు గాయపడొచ్చని,అలాంటివి పైకి గుర్తించ లేకపోయి నా లక్షణాలను గ్రహించి వెంటనే వైద్యసహాయం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు అడిగిన వివిధ సందేహాలను డాక్టర్ కేవీఆర్ శాస్త్రి, ప్రొఫెసర్ మానస్ పాణిగ్రాహి ,ప్రొఫెసర్ సుచంద భట్టాచార్జీ తదితరులు నివృఎత్తి చేశారు. ఈ సందర్భంగా హాజరైన ప్రముఖులు మాట్లాడుతూ, భారతదేశంలో మరణాలకు రోడ్డు ప్రమాదాలు, అందులోనూ మెదడుకు అయ్యే గాయాలే ప్రధాన కారణాలవుతున్నాయి. ప్రతియేటా ఈ ప్రమాదాల వల్ల దేశంలో ఏడాదికి లక్షన్నర మంది ప్రాణాలు కోల్పోతుండగా, మరో 5 లక్షల మంది తీవ్ర గాయాల పాలవుతున్నారు. తలకు అయ్యే గాయాల్లో 60% వాటికి రోడ్డు ప్రమాదాలే కారణం,అందులోనూ ద్విచక్ర వాహనాల మీద వెళ్లేటప్పుడు అయ్యేవే ఎక్కువ. 1970లో ఒక కిలోమీటరకు 1.14 వాహనాలే ఉంటే, 2018 నాటికి ఆ సంఖ్య ఏకంగా 43కు చేరింది. ఎక్కువగా 20-45 సంవత్సరాల మధ్య వయసున్నవారు, ఆర్థికంగా వెనకబడినవారే ఈ ప్రమాదాల బారిన పడుతున్నారు.దీనివల్ల ఉత్పాదక వయసులో ఉన్నవారు మరణించి, ఆ కుటుంబాలపై పెనుభారం పడుతోంది. రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన లేకపోవడం, హెల్మెట్లు సరిగా వాడకపోవడం, రహదారులు సరిగా లేకపోవడం,చట్టాలను పట్టించు కోకపోవడం ,ఆస్పత్రికి రావడానికి ముందు ప్రాథమిక చికిత్సలు అందకపోవడం, ఆస్పత్రుల లోనూ న్యూరోసర్జరీ విభాగాలు పటిష్ఠంగా ఉండకపోవడం లాంటివి ఎక్కువశాతం మెదడుగాయాల వల్ల సంభవించే మరణాలకు కారణమవుతున్నాయి.ఈ విషయాల న్నింటిపైనా అవగాహన పెంపొందించుకుని,తోటి వారికి కూడా సాయపడాలి అని కోరారు.

# పౌరహక్కుల సంఘం స్వర్ణోత్సవ సభలు..విజయవంతం

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః పౌరహక్కుల సంఘం స్వర్ణోత్సవసభలు బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రెండురోజుల పాటు విజయవంతంగా జరిగాయి.పౌర,ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణా ప్రస్థానంలో పౌరహక్కుల సంఘం 50యేళ్ళుపూర్తిచేసుకున్న సందర్భంగా ఈ సభలు జరిగాయి. రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రతినిధులు పెద్దసంఖ్యలో హాజరై హక్కుల ఉద్యమ ప్రస్థానానికి సంఘీభావం తెలిపారు.ఆధ్యాత్మిక రాముడు, రాజకీయ రాముడిగా మారడాన్ని కార్మికసంఘాలు గుర్తించాలని కోరారు. కొత్త కార్మికచట్టాలు అమలులోకి వస్తే రాబోయే ప్రమా దాలను ముందుగా గుర్తించాలని సూచించారు. రైతులు ఉద్యమించి కేంద్రప్రభుత్వం రూపొందించిన 3చట్టాలను ప్రభుత్వం వెనక్కుతీసుకునేలా పోరాటం చూపాయని, ఇది రైతుల ఉద్యమ విజయమన్నారు. కేంద్రప్రభుత్వం తాజాగా రైతు ఉద్యమంపై ఉక్కుపాదం మోపడంపై వక్తలు ఆగ్ర హం వ్యక్తం చేసాయి. బీజేపీ ధోరణలు ఫాసిజంపై అడుగులు వేస్తున్నాయని, కార్మక చట్టాలు కార్మిక జీవన విధ్వంసాన్ని సృష్టిస్తున్నాయని పి.ప్రసాద్ (ఐఎఫ్‌టీయూ) అన్నారు. ప్రజాఉద్యమా ల్లో యువత భాగస్వామ్యం కావాలని, ప్రజాఉద్య మాలు ప్రజలభాగస్వాములయ్యేందుకు దోహదప డాలని సూచించారు.12గంటల పనివి ,దానం కార్మికుల జీవితాలను ఛిద్రం చేస్తున్నాయని వాపోయారు. క్రాంతిచైతన్య ప్రొ.మాధురి, కన్నెగంటి రవి,డా.మాడభూషి శ్రీధర్,ప్రొ. హరగోపాల్, జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, హర్షసుందర్, షేర్వాని, కే.శ్రీని వాస్(ఎడిటర్), ప్రొ.మధుప్రసాద్‌లు ఈ కార్యక్ర మంలో అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు .సాం స్కృతిక కార్యక్రమాలు స్ఫూర్తివంతంగా సాగాయి. సభల అనంతరం ఊరేగింపు నిర్వహించారు.

# పీచర సునీతారావు సాహిత్య పురస్కారాలు ప్రదానం

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః పీచర సునీతారావు స్మృతిలో సాహిత్యపురస్కారాలను రవీంద్రభారతిలో ప్రదానం చేసారు. గజ్జల రామకృష్ణ(కవిత్వం), చింతకింద శ్రీనివాస్(కథ), ఆడెపు లక్ష్మీపతి (విమర్శ), లక్ష్మణ చక్రవర్తి(విమర్శ)-లకు ఒక్కొక్కరికి రూ.15వేలు నగదు పురస్కారాలను ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. పీచర సునీతారావు పురస్కారాల కమిటి ఛైర్మెన్ విజయేందర్‌రావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.తన సతీమణి స్మృతిలో వరుసగా మూడోసారి ఈ అవార్డులను ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.తెలంగాణ సాహిత్యఅకాడమీ తొలిఅధ్యక్షుడు డా.నందిని సిధారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సాహితీవేత్తలు-సుంకిరెడ్డి నారాయణరెడ్డి, అమ్మంగి వేణుగోపాల్,కాసుల ప్రతాప్‌రెడ్డి,కేపీ అశోక్‌కుమార్,కాంచనపల్లి గోవర్ధన్(తంగేడు పత్రిక సంపాదకులు),వేముగంటి మురళీకృష్ణ అతిథులుగా పాల్గొన్నారు.పి.రవీందర్‌రావు, మన్మోహన్‌రావు,బాలచందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మహిళాదినోత్సవం సందర్భంగా జిమ్‌లో మహిళలను సన్మానించిన ప్లానెట్ ఫిట్‌నేస్ జిమ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం రోజున ప్లానెట్ ఫిట్నెస్ జిమ్ ఆధ్వర్యంలో మహిళలను నాగులూరి మాధురిక, పలక ఉషారాణి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

# రంజాన్ తోఫా పంపిణి కార్యక్రమంలో మాజీ మంత్రి మహ్మద్ అలీ ,ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్...హౌసింగ్ బోర్డ్ కలర్స్ ఫంక్షన్ హాల్ లో ఉప్పల్ నియోజకవర్గ ముస్లిం మైనార్టీ ఇంచార్జ్ బద్రుద్దీన్ అద్వర్యం లో ఆదివారం ఎర్పాటు చేసిన రంజాన్ తౌఫా నిరుపేద మిహిళలకు ఉచితముగా సరకుల పంపిణి కార్యక్రమానికి ముక్య అతిథి గా మాజీ మంత్రి మహ్మద్ అలీ గారు ,ఎమ్మేల్యే బండారి లక్ష్మా రెడ్డి గారు పాల్గొని సరుకులను పంపిణి చేశారు ఈ కార్యక్రమం లో ముస్లిం మతపెద్దలు తదితరులు పాల్గోన్నారు .

# 13న పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ఈనెల 13న శ్రీసాయి చంద్ర ఎడ్యుకేషనల్ కల్చరల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో వికలాంగులకు, పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ నిర్వహించనున్నారు. ఈమేరకు మాదారి తిరుపతి ఓ ప్రకటనలో తెలిపారు. గాయని ఆమని నిర్వహణలో సినీసంగీత విభావరి నిర్వహిస్తున్నామని తెలిపారు. కుసుమ భోగరాజు(ఆదర్శ ఫౌండేషన్), మాదారి ప్రదీప్,కుసుమ నాని ఈమేరకు బ్రోచర్‌ను విడుదల చేసారు.



కాప్రా, మేజర్ న్యూస్.. మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని న్యూ నర్సింహానగర్ కాలనీలో డ్రైనేజీ ఓవర్ ఫ్లో, మంచినీటి సరఫరా సమస్యలపై ఆదివారం స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పర్యటించారు. . అనంతరం ఆయన కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలో నెలకొన్న డ్రైనేజీ ఓవర్ ఫ్లో సమస్య అధికారుల దృాఎష్టికి తీసుకెళ్ళి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స మేనేజర్ వేణుగోపాల్, కాలనీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, రమేష్ గౌడ్, సంతోష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులను స్వరాష్ట్రానికి తెచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

## నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ విజ్ఞప్తి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన తెలంగాణకు చెందిన నాలుగో తరగతి ఉద్యోగులను స్వరాష్ట్రానికి తీసుకువచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు చెందిన 850 మంది నాలుగో తరగతి ఉద్యోగులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించారని గుర్తు చేశారు. ఈ విషయమై గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి అనేక మార్లు విన్నవించగా విడతల వారీగా 689 మందిని తీసుకురాగా... మరో 161 మంది ఉద్యోగులు అక్కడే ఉండిపోయారని గుర్తు చేశారు. రెండేళ్ల క్రితమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్కడ మిగిలిపోయిన వారిని రిలీవ్ చేసిందని, తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని విన్నవించారు. ఏపీలో పని చేస్తున్న ఉద్యోగులు కుటుంబాలకు దూరంగా ఆర్థిక ఇబ్బందులతో అనేక బాధలు పడుతున్నారని, వారి పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని అవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి తీసుకువచ్చిన తెలంగాణ ఉద్యోగులలో సచివాలయం ఉద్యోగులను హెచ్ఓడీలకు, హెచ్ఓడీ ఉద్యోగులను జిల్లాలకు పంపించారని తెలిపారు. గత ప్రభుత్వానికి పలు మార్లు విన్నవించగా సచివాలయం ఉద్యోగులను తిరిగి సచివాలయానికి పంపించి... హెచ్ఓడీ ఉద్యోగులను మాత్రం జిల్లాలోనే ఉంచారని తెలిపారు. దీంతో ఆంధ్రప్రదేశ్ నుంచి స్వరాష్ట్రానికి వచ్చినప్పటికీ దూర ప్రాంతాలలో ఉద్యోగాలు చేస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఏపీలో పని చేస్తున్న ఉద్యోగులను, తెలంగాణ జిల్లాలకు బదిలీ చేసిన హెచ్ఓడీ ఉద్యోగులను తిరిగి హెచ్ ఓ డీ లకు తీసుకురావాలని విన్నవించారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగో తరగతి ఉద్యోగులకు న్యాయం చేస్తారని సంపూర్ణ విశ్వాసం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి నెలా ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తూ మాట నిలువుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగో తరగతి ఉద్యోగులకు న్యాయం చేస్తారనే విశ్వాసం వ్యక్తం చేశారు.

# ప్రపంచ కిడ్నీ.. మహిళా దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ బైక్ రైడ్

## జెండా ఊపి రైడ్‌ని ప్రాంభించిన, అనిల్ కుమారు ఐపిఎస్






హైదరాబాద్ మేజర్ న్యూస్ : కిడ్నీ వ్యాధుల గురించి ప్రజలలో చైతన్య కలిగించడానికి ,కిడ్నీ ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయరాదనే ఉదేశ్యంతో, కిడ్నీల రక్షణే అందరి ప్రధమ ధ్యేయం అనే నినాదంతో మెడికవర్ హాస్పిటల్స్,హార్లీ డేవిడ్సన్ బైకర్స్,ఆదివారం రోజు సంయుక్తంగా బైక్ రైడ్ నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమం మెడికవర్ హాస్పిటల్స్,హైటెక్ సిటీ సెంటర్ నుండిప్రారంభించి మెడికవర్ ఉమన్ అండ్ చైల్డ్ హాస్పిటల్స్ మీదుగా బేగంపేట మెడికవర్ హాస్పిటల్స్ కి వెళ్లి తిరిగి మెడికవర్ హాస్పిటల్స్,హైటెక్ సిటీ చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో 100 మంది బైక్ రైడర్స్ పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిజీ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, తెలంగాణ పోలీస్
అనిల్ కుమారు మాట్లాడుతూ.. ప్రజలకు కిడ్నీ వ్యాదులపై ఇటువంటి అవగాహన కార్యక్రమం నిర్వహించిన మెడికవర్ హాస్పిటల్స్ వారిని అభినందిస్తున్నాను అన్నారు. డాక్టర్ అనుపమ పందూరు మాట్లాడుతూ,మారిన జీవన శైలి,సరైన పోషకాలు లేని ఆహారం తీసుకోకపోవడం, సమయానికి తినకపోవడం,నీరు ఎక్కువగా తాగకపోవడం,వ్యాయామం చేయకపోవడం కిడ్నీ సమస్యలకు కారణాలవుతున్నాయి.నేటి ఆధునిక జీవితాల్లో మహిళలైతే పని ధ్యాసలో పడిఆరోగ్యం సంగతే మర్చిపోతున్నారు. ప్రతి సంవత్సరం ప్రతి ఒక్కరు స్త్రీలు,పురుషులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవడం వల్ల వ్యాధులను ముందుగానే అరికట్టవచ్చు అన్నారు. డాక్టర్ కమల్ కిరణ్
మాట్లాడుతూ, కిడ్నీలు మానవ శరీరంలోని ప్రధాన అవయవాలలో ఒకటి. రక్తాన్ని శుద్ధి చేసి అందులో నుంచి హానికరమైన మలినాలను తొలగించి,తిరిగి శుద్ధమైన రక్తాన్ని శరీరానికి అందించే కీలకపాత్రను కిడ్నీలు పోషిస్తాయి.కిడ్నీ వ్యాధుల పట్ల సరైన అవగాహన లేకపోవడం వలన తొలి దశలో వ్యాధి ని గుర్తించడానికి వీలుకాని పరిస్థితి ఏర్పడింది. మన దేశ జనాభాలో 10 శాతం మంది దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధులతో బాధపడుతున్నారు. క్రానిక్ కిడ్నీ డిసీజ్ ,జనాభాలో 17.2% మందిని ప్రభావితం చేస్తోంది అన్నారు. మధుమేహం, రక్తపోటు వ్యాప్తికి ప్రధాన కారణాలు, భారతదేశం లో సుమారు 60మిలియన్ల మందికి మధుమేహం ఉందని అంచనా వేయబడింది,ప్రత్యేకంగా కిడ్నీ ఆరోగ్యానికి సంబంధించిన ఆహారాన్ని ,శ్రద్ధను పెంపొందించుకునే యోచన చేయాలనీ, 30ఏళ్ళు పై బడిన వారు, బీపీ లేదా షుగర్ ఉన్నవారు ప్రతి సంవత్సరం కనీసం ఒకసారి కిడ్నీ స్క్రీనింగ్ చేయించుకోవాలని అయన సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్




హాస్పిటల్స్ చీఫ్ అఫ్ బిజినెస్ ఆపరేషన్స్ మహేష్ దెగ్లూర్కర్, నెఫ్రోలోజిస్ట్ డాక్టర్ అరుణ్ కుమార్,తెలంగాణ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గేష్, సుధీర్ రెడ్డి, సెంటర్ హెడ్ అనూష ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# పారామెడికల్ విద్యార్థులు సేవల్లో వైద్య విద్యార్థులతో సరి సమానం....నిమ్స్ డైరెక్టర్ డా.నగరి బీరప్ప



సోమాజిగూడ/మేజర్ న్యూస్: నిమ్స్ మే లో ఆదివారం జరిగిన ప్రొఫెసర్ కాకర్ల సుబ్బారావు జాతీయ సదస్సులో నిమ్స్ డైరెక్టర్ డా: నగరి బీరప్ప ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వైద్య అనుబంధ విద్యార్థులు విషయ పరిజ్ఞానంలో, సాంకేతిక పరిజ్ఞానంలో వైద్య విద్యార్థులకు ఏమీ తీసిపోరని వారితో సమానంగా సేవలు అందిస్తారనీ వారి సేవలు రోగ నిర్ధారణ, చికిత్సలో ఎంతో విలువైనవనీ కొనియాడారు. వైద్య అనుబంధ వృత్తి నిపుణులకు ప్రపంచంలో ఎంతో డిమాండ్ ఉందని, నిపుణులైన సాంకేతిక నిపుణుల కొరత చాలా ఉందని తెలిపారు. ముమ్ముందు ఈ విభాగాల్లో డిగ్రీ, పీజీ చేసిన వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ వైద్య అనుబంధ వృత్తి నిపుణుల మండలి చైర్మన్ డా: విజయ కుమార్ కుతాల, నిమ్స్ రేడియాలజీ సీనియర్ ప్రొఫెసర్ డా: వై జ్యోత్స్న రాణి పాల్గొని ప్రసంగించారు. సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రఫర్స్ తెలంగాణ చాప్టర్ నిర్వహిస్తున్న నిరంతర బోధన కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ సదస్సులో ఎం ఎన్ జే ఆసుపత్రి డైరక్టర్ డా: జయలత నేతగాని, నిమ్స్ ప్రొఫెసర్ డా: సుజాత పట్నాయిక్, నిమ్స్ రేడియాలజిస్ట్ డా: టి. గణేష్, కిమ్స్ రేడియాలజిస్ట్ డా: జ్వాలా శ్రీ కళ, చెన్నై కి చెందిన డా: మురుగేష్, తిరువనంతపురం కి చెందిన డా: కృష్ణ కుమార్, విజయా డయాగ్నొస్టిక్ కీ చెందిన డా: సుదాన్షు శేఖర్, చైతన్య యూనివర్సిటీ మోహినీ లత, మల్లా రెడ్డి మెడికల్ కాలేజ్ రేవతి ఆర్ముఘం వివిధ అంశాలలో అతిధి ఉపన్యాసాలు చేశారు.సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రఫర్స్ అధ్యక్షులు విలాస్ కే భదానే మరియు సెక్రెటరీ జనరల్ శ్రీ జగదీశ్ ఎన్ జగ్తప్, ఉపాధ్యక్షులు సింగరేణి ఆసుపత్రి కి చెందిన ఎస్. యాదవ రెడ్డి తెలంగాణ చాప్టర్ నిరంతర విద్యా కార్యక్రమాలను అభినందించారు. ఈ సదస్సులో తెలంగాణ అధ్యక్షులు దామోదర్ నాయుడు స్వాగత ఉపన్యాసం చేయగా, సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రఫర్స్ సి ఇ వో, నిమ్స్ కాలేజ్ ఆఫ్ అల్లైడ్ హెల్త్ సైన్సెస్ ప్రిన్సిపాల్ శిరందాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ సాంకేతిక నిపుణులకు ఎంతో క్రమశిక్షణ అవసరమని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు మెరుగు పరుచుకోవాలి అని వారికి మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. తెలంగాణ చాప్టర్ నిర్వహించిన ఈ జాతీయ సదస్సులో తెలుగు రాష్ట్రాల నుండి వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్ కళాశాలల విద్యార్థులు మరియు వివిధ రాష్ట్రాల నుండి దాదావు 450 మంది రేడియోగ్రఫీ విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సుకు నిమ్స్ కి చెందిన ఎం. ఏ. వారిస్ కార్యనిర్వహక కార్యదర్శి గా వ్యవహరించగా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ గా ఎం ఎన్ జే ఆసుపత్రికి చెందిన మహేష్ బసవెని వ్యవహరించారు.

# కింగ్‌కోఠిలోని కామినేని ఆసుపత్రిలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష ఆదరణ - చైర్మన్ కామినేని సూర్యనారాయణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కింగ్‌కోఠిలోని కామినేని ఆసుపత్రి మహిళలకోసం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ఆసుపత్రి చైర్మన్ కామినేని సూర్యనారాయణ పేర్కొన్నారు. మార్చి,8వ తేది రోజునే 300 మందికిపైగా మహిళలు శిబిరానికివచ్చి,ఉచితంగా రక్త పరీక్షలు ,స్కానింగ్ చేసినట్లు ఆయన తెలిపారు. తమ ఆసుపత్రి ఈనెల15వ తేదివరకు మహిళలకు ఉచితంగా అన్ని రకాల టెస్టులు చేస్తున్నట్లు, ఈ అవకాశాన్ని మహిళలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ ఆసుపత్రిలో ఉచితంగా మహిళలకు కంప్లీట్ బ్లడ్ పిక్చర్,కంప్లీట్ మూత్ర పరీక్ష,థైరాయిడ్ ఫంక్షన్ టెస్ట్,గైనకాలజీ కన్సల్టేషన అల్ట్రా సౌండ్,అబ్డోమెన స్కానింగ్‌లు అందుబాటులో ఉన్నాయని,ఈ పరీక్షలు చేయించుకునేందుకు ఫోన్ 7815978159అనే నెంబర్‌కు ఫోన్‌చేసి,అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోవాలన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఎంతో బాగుంటుందని,మహిళల ఆరోగ్యంకోసం కామినేని ఆసుపత్రి ఏప్పటికి ముందుంటుందన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నా మొదటి ప్రాధాన్యత : ఎమ్మెల్యే కేపీ



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి తన మొదటి ప్రాధాన్యత అని, స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కేపీ వివేకానంద పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానందను మర్యాద పూర్వకంగా కలిసారు. గత పదేళ్ల కాలంలో ఎంతో అభివృాఎద్ధి జరిగిందని, కాలనీని మరింత వేగవంతంగా అభివృాఎద్ధి చేయాలని కోరారు. కాలనీలలో నెలకొని ఉన్న పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మట్లాడుతూ కాలనీ అభివృాఎద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అదేవిదంగా పలు కాలనీలలో పెండింగ్ లో ఉన్న సమస్యలను త్వరిత గతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని ఫోన్ ద్వారా ఎమ్మెల్యే కేపీ వివేకానంద అధికారులను అదేశించారు.

# శ్రీ బాలాజీ నగర్ కాలనీ నూతన కమిటి ఏకగ్రీవ ఎన్నిక

## అధ్యక్షులుగా మందడి సురేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గంజి వెంకటేశం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీ బాలాజీనగర్ కాలనీ సంక్షేమ సంఘం సర్వ సభ్యసమావేశం టి. శంకర్‌రెడ్డి, కాలనీ గౌరవాధ్యక్షులు డి.సాంబిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ నూతన అధ్యక్షులుగా మందడి సురేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గంజి వెంకటేశం, ఉపాధ్యక్షులుగా సిహెచ్. సుధీర్‌రెడ్డి, కోశాధికారిగా టి. శ్రీశైలం, జాయింట్ సెక్రటరీగా బి. మోహన్‌రెడ్డి, కల్చరల్ సెక్రటరీగా డి, ఉమలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షులు మందడి సురేదర్‌రెడ్డి, కార్యదర్శి గంజి వెంకటేశం మాట్లాడుతూ త్వరలో కాలనీ పూర్తిస్థాయి కమిటీని ప్రకటిస్తామన్నారు. కాలనీ వాసులకు అందుబాటులో ఉంటూ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని, కాలనీలో నెలకొన్న సమస్యలను ఎప్పటికపుడు అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా పని చేస్తామని వారు పేర్కొన్నారు.



# అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలి

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రైవేట్ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ (క్యూఎంఆర్ఎస్ఎంఏ) నూతన కమిటీ సభ్యులు అసోసియేషన్ అభివృాఎద్ధికి కృాఎషి చేయాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ మండల గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం (క్యూఎంఆర్ఎస్ఎంఏ) నూతన కార్యవర్గ సభ్యులు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్సీ శుభాకాంక్షలు తెలియజేశారు. వారి సమస్యల పరిష్కారం కోసం కృాఎషి చేస్తానని ఎమ్మెల్సీతెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శివయ్య, వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మేడ్చల్ జిల్లా కో ఆప్షన్ సభ్యులు వర్రపసాద్, నూతన అధ్యక్షులు చింతల మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్, కోశాధికారి సీహెచ్ గోవర్ధన్ రెడ్డి, సభ్యులు నందారెడ్డి, రాజులు, ఆర్ఎన్ చారీ, శ్యామల్ రావు, రాజేష్, లోకనాథం, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రి బాయి పూలే సేవలు మరువలేనేవి



బోరబండ, మేజర్ న్యూస్ : బోరబండ డివిజన్ ఎస్ ఆర్ టి నగర్ లో పావనం శివశంకర్ మాల ( బొట్టు శివ)ఆధ్వర్యంలో సావిత్రిబాయి వూలే వర్ధంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ బోరబండ డివిజన్ సీనియర్ నాయకులు ఎన్ విజయ్ కుమార్ సావిత్రి చిత్ర పటానికి వూల మాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ సర్దార్, బీసీ సెల్ అధ్యక్షులు బైక్ రమేష్, మహిళా ప్రెసిడెంట్ దేవమ్మని, భరత్ నగర్ ప్రెసిడెంట్ ఖలీల్, చంద్రశేఖర్, గోపాస్ దశరథం, మహమ్మద్ యూసుఫ్, మల్లేష్, కిరణ్ కుమార్, యూత్ అధ్యక్షులు బాబురావు, ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ వసంత్ రావు, నాగమణి, పద్మ, రమేష్, నారా యణ, శంకర్, ఠాగూర్, డి కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# 'మహి' మహిళలే



సిద్ధేంద్ర ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో మహిళాదినోత్సవం నిర్వహించారు. ఐపీసీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షురాలు పుష్పాంజలిని మహిళాపురస్కారంతో సత్కరించారు.రిటైర్డ్ జస్టిస్ ఏ.రామలింగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహిళలో 'మహి' ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని దేవసేన సిద్ధేంద్ర నిర్వాహకురాలు పాల్గొంటున్నారు. డా.వేణుగోపాల్,అనురాధ పాల్గొన్నారు. **–ముషీరాబాద్/ రవీంద్రభారతి, మేజర్‌న్యూస్**

## సిఎం రిలీఫ్ ఫండ్ పత్రాన్ని బాధితుడికి అందజేసిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ఃసి.ఎం.ఆర్.ఎఫ్.కింద కార్వాన్ నియోజకవర్గంకు చెందిన లక్ష్మణ్‌కు ఆదివారం దారుస్సలామ్‌లో కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ ప్రత్యేకంగా లక్ష రూపాయల ఖర్చుతోకూడిన వైద్యంకు సంబంధించి సి.ఎం.రిలీఫ్ ఫండ్ పత్రాన్ని అందజేశారు.

## మార్మిక నది కవిత్వం ఆవిష్కరణ



శ్రీభం సాయి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో కవి బిక్కి కృష్ణ రచించిన మార్మికనది –కవిత్వం పుస్తకం ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమం రవీంద్రభారతిలో జరిగింది. ఈ సందర్భంగా పలువురు సాహితీవేత్తలను, మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని సాహితీసే వారంగాల్లో ఉన్నప్రతిభావంతులైన మహిళమూర్తులను సత్కరించారు. **–ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు

సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్‌ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

## మెకానిక్స్ మేక్ ది వరల్డ్ బెటర్' అనే థీమ్‌తో వాల్వోలిన్ గ్లోబల్ ఇండియా 4వ ఎడిషన్ మెకానిక్స్ మంత్ క్యాంపెయిన్

### 'మెకానిక్స్ ప్రపంచాన్ని మెరుగుపరుస్తుంది'లో మెకానిక్స్ కీలక పాత్రను జరుపుకోవడానికి మార్చిని ఉపయోగిస్తున్న గ్లోబల్ బ్రాండ్




హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇంజన్ ఆయిల్ తయారీలో అగ్రగామిగా ఉన్న వాల్వోలిన్ కమ్మిన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (వాల్వోలిన్ కమ్మిన్స్), మొబిలిటీలో డ్రైవింగ్ ఆవిష్కరణలో ప్రముఖ గ్లోబల్ లూబ్రికెంట్ ప్రొవైడర్, అధికారికంగా తన మెకానిక్స్ మంత్ క్యాంపెయిన్ 4వ ఎడిషన్‌ను ప్రారంభించింది. ప్రపంచవ్యాప్తంగా, భారతదేశంలో. ఈ సంవత్సరం ప్రచారం, 'మెకానిక్స్ మేక్ ది వరల్డ్ బెటర్,' అనే అంశం మెకానిక్‌ల ప్రయత్నాలను గౌరవించడం, సమాజం సజావుగా పనిచేయడంలో వారి అనివార్య పాత్రకు కృతజ్ఞతలు తెలియజేయడం. బ్రాండ్ మార్చి నెలను అంకితం చేస్తుంది మరియు మెకానిక్‌లను జరుపుకోవడానికి, శక్తివంతం చేయడానికి ఏడాది పొడవునా కొనసాగుతున్న ప్రయత్నాలను అందిస్తుంది, దీని అమూల్యమైన పని మన జీవితాలను అనేక విధాలుగా మెరుగుపరుస్తుంది. మెకానిక్‌ల యొక్క అమూల్యమైన సహకారాల గురించి అవగాహన పెంచడానికి వారి స్థానిక మెకానిక్‌లకు హృదయపూర్వక సందేశాలను తెలియజేయడానికి ప్రజలను ప్రోత్సహించడానికి రేడియో, డిజిటల్ ఛానెల్‌లు మరియు ఆన్-గ్రౌండ్ కార్యకలాపాల వంటి వివిధ మాస్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను ఈ ప్రచారం ఉపయోగించుకుంటుంది.

కొనసాగుతున్న ముస్కాన్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌లో భాగంగా, ట్రక్ డ్రైవర్లు, మెకానిక్‌లు మరియు తక్కువ సేవలందించే కమ్యూనిటీల పిల్లలకు విద్యాపరమైన సహాయాన్ని అందిస్తోంది. స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్, 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులకు అందించడం, వారి విద్యావిషయక కార్యక్రమాలను సులభతరం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా, స్కాలర్‌షిప్ గ్రహీతలు కంపెనీ ఉద్యోగుల నుండి మార్గదర్శకత్వం పొందుతారు, వారు విద్యా రంగాలకు మించి మార్గదర్శకత్వం అందించడానికి తమ సమయాన్ని వెచ్చిస్తారు. ఈ రోజు వరకు, స్కాలర్‌షిప్ మరింత విస్తరణ కోసం ప్రణాళికలతో 3500+ పిల్లలకు ప్రయోజనం చేకూర్చింది.

వాల్వోలిన్ కమ్మిన్స్ మార్కెటింగ్ హెడ్ శ్రీమతి ఇప్షితా చౌదరి ఇలా వ్యాఖ్యానించారు, గత సంవత్సరం, సామాజిక విధులను కొనసాగించడంలో మెకానిక్స్ యొక్క కీలక పాత్రను గుర్తించడంపై మా దృష్టి కేంద్రీకరించబడింది. 2024లో, మెకానిక్‌లకు కృతజ్ఞతలు తెలియజేయాలని, ఇతరులను కూడా అదే విధంగా చేసేలా ప్రేరేపించాలని మేము కోరుకుంటున్నాము

## కార్యకర్తలు సమిష్టిగా బీజేపీ విజయానికి కృషి చేయాలి

### - చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి





హైదరాబాద్, మేజర్ న్యూస్: పార్టీ కార్యకర్తలు సమిష్టిగా బీజేపీ విజయానికి కృషి చేయాలని చేవెళ్ళ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు. హైతాబాద్ మండలం సాయి రెడ్డి గూడెం, మల్లన్న జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ షాబాద్ మండల అధ్యక్షుడు అద్వర్యంలో నాందారఖాన్ పేట్, లింగ రెడ్డి గూడ, సాయిరెడ్డి గూడ, పెద్దవేడ్ గ్రామానికి చెందిన 35 మంది యువకులకి శ్రీ విశ్వేశ్వరరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బీజేపీ నాయకులు రాము, మహేందర్, కృష్ణ చారి, పొన్న రాజీవ్ రెడ్డి, పొన్న రాజేందర్ రెడ్డి, జదీశ్ గౌడ్, రవి గౌడ్, జనార్దన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, క్యామ నారాయణ, నరేందర్ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

### - మొదటి మహిళా పంతులమ్మగా సావిత్రిబాయి పూలేని ప్రకటించాలి - వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాయబండి పాండురంగాచారి

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : సావిత్రి భాయ్ పూలే ను మొట్టమొదటి మహిళా పంతులమ్మగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ప్రకటించాలని వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగ చారి డిమాండ్ చేశారు. ఆదివారం సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి కొత్తపేటలోని తెలంగాణ అమరుడు సిరిపురం యాదయ్య చౌరస్తాలో పార్టీ నాయకులతో కలిసి ఆయన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాండురంగచారి మాట్లాడుతూ తొలి మహిళా సంఘసంస్కరణి,ఈ దేశవు మొదటి పంతులమ్మ తల్లి సావిత్రిబాయి పూలే అని, స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి మహిళ ఉద్యమకారినని అన్నారు. యుక్త వయసు నుండే. అణగారిన వర్గాల అభ్యున్నతి కి పాఠశాలలు ఏర్పాటుచేసి,మను వాదులు ఎన్ని ఆటంకాలు సృష్టించిన వాటిన అధిగమించి గొప్ప మాతృమూర్తి అని,మూఢ విశ్వాసాలు ఆచరించనంత కాలం ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు రాదని గుర్తించి,హేతుబద్ధ కవితల్లో ప్రతిబింబించే వారని,క్రాంతి బాయిగా ప్రజలందరూ పిలుచుకునే సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశ చరిత్రలో ధృవతారగా వెలుగుతూనే ఉంటుందని అన్నారు. బీసీ సంఘ నాయకుడు దండు నిరంజన్, మైనార్టీ నాయకులు సామాజిక ఉద్యమ నాయకుడు ఎండి. ఇస్మాయిల్ వర్కర్స్ పార్టీ సిద్ధాంతాలు,ఆశయాలు నచ్చి, రాష్ట్ర



పార్టీ అధ్యక్షులు రాయబండి పాండురంగ చారి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వి. రాములు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బి జంగయ్య ముదిరాజు, రాష్ట్ర సహా కార్యదర్శి కొప్పు యాదయ్య, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పూజారి శ్రీను, ఎల్ బి ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ అజయ్ కుమార్ వర్కర్స్ పార్టీ నాయకులు దండు నిరంజన్, ఎండి ఇస్మాయిల్,మునుకుంట్ల మురళి, పురుషోత్తం చారి, వర్రే ఇస్తారి రాజేశ్వరరావు కమలమ్మ, విజయలక్ష్మి,పాండురంగం, మారయ్య,తదితరులు పాల్గొన్నారు.

### కోఠి రాణిపార్కులోని శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంవద్ద అన్నదాన కార్యక్రమం



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో ఆదివారం కోఠి ఎస్.బి.ఐ. ఏదురుగాగల శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ఆలయంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భక్తులకు రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తులకు అన్నంను వడ్డించారు. ఈ కార్యక్రమంలో సేనా నేతలు వై.శ్రీనివాస్‌రావు, సునీల్ అగర్వాల్,మనోజ్,అభినయ్,అస్మిత్ అగర్వాల్, నరేష్, ఆనంద్ మిశ్రా,రామేశ్వర్ మిశ్రా, వీరేందర్ ఆవస్థీ,రాజరాం,విజయ్ పాల్గొన్నారు.

### మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు

## కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు

### బీసీ సంఘం నాయకులు తేళ్ల హరికృష్ణ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు తేళ్ల హరికృష్ణ హర్షం వ్యక్తం చేశారు. మున్నూరు కాపు కార్పొరేషన్ కోసం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని మున్నూరు కాపు సంఘాలు తమదైన శైలిలో పోరాటం చేసిన అధ్యక్షులకు, కార్యవర్గ సభ్యులకు, ప్రభుత్వ అధికారులకు, ఇంటలిజెన్స్ విభాగానికి, మున్నూరు కావు రాష్ట్ర రాజకీయ నాయకులకు, రాష్ట్రంలో ఉన్న అన్ని మున్నూరు కావు సంఘాలు తరవున శుభాకాంక్షలు అభినందనలు తెలియజేస్తూ పది రోజులలో మున్నూరు కావు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వ అధికారి ద్వారా తెలియజేసినందుకు ప్రభుత్వ అధికారులకు కూడా ధన్యవాదాలు తెలిపారు.

# కళాదర్బార్ వేడుకలు



కళాదర్బార్ ఆధ్వర్యంలో మహిళాదినోత్సవం వేడుకలు త్యాగరాయగానసభలో ఘనంగా నిర్వహించారు. ఝాన్సీలక్ష్మీబాయి నారీశక్తి పురస్కారాలను ప్రదానం చేసారు. డా.సముద్రాల వేణుగోపాలాచారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సినీసంగీత విభావరి అలరించింది. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# సందర్శన

హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ , కుటుంబసభ్యులతో కలసి అయోధ్య బాలరాముడిని సందర్శించుకున్నారు. గొప్ప ఆధ్యాత్మికభావనకు తాము లోనయ్యామని వారు ఓ ప్రకటనలో తెలిపారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## డాక్టరేట్ ప్రదానం



మాదారి తిరుపతికి హోలీ స్పిరిట్ క్రిస్టియన్ యూనివర్సిటీ అమృతవాణిలో నిర్వహించినకార్య క్రమాలు,సేవాకార్యక్రమాలను గుర్తించి సామాజిక సేవారంగంలో గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఈ కార్యక్రమం రవీంద్రభారతిలో జరిగింది. **-ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**